




# గురువాణి





- పుట్టుక గుట్టు అందరికీ **తెలుస్తుంది**., 'పుట్టినవానికి తప్ప'.
  చావు గుట్టు ఎవరికి **తెలియదు**., 'చచ్చిన వానికి తప్ప'.

- **కళ్ళు** మూసుకుంటే **పదార్థం** అంతా ఏకం అవుతుంది.
  **మనసు** మూసుకుంటే **శక్తి** అంతా ఏకం అవుతుంది.

- కర్మ సిద్ధాంతం అంటే జన్మ **పరంపరల** సిద్ధాంతం కాదు.,
  మన ప్రతి కదలిక **భగవంతుని** కదలికే అన్న విశ్వాసమే కర్మ సిద్ధాంతం.

- ఇచ్చిన అప్పు తిరిగి **వస్తే**..... తీసుకున్న వాని బాకీ తీరినట్టు.
  ఇచ్చిన అప్పు తిరిగి **రాకుంటే**.... నీ బాకీ తీరినట్టు.

- దేహంలో ప్రాణం ఉన్నంతవరకు.... మట్టి నీ కాళ్ళ **కింద** ఉంటుంది.
  ప్రాణం పోయాక.... మట్టి నీ దేహం **పైన** ఉంటుంది.

- దుఃఖం అంటే సంకల్పాలను **పెంచుకోవడం**,
  సుఖం అంటే సంకల్పాలు **లేకపోవడం**.

- శాస్త్రం వలన **పొందడం** జరగదు.
  పొందిన తర్వాత శాస్త్రం **రూఢీ** పరుస్తుంది.
  **అంతవరకే** శాస్త్ర ప్రయోజనం.